


www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

గురువారం | 09 | జూలై | 2026 | పేజీలు: 08




## తల తాకట్టు పెట్టైనా హామీలను నెరవేరుస్తాం

**జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ మంజూరు చేస్తా**

**గుడిసెల్లో నివసిస్తున్న ప్రతి పేదవాడికి శాశ్వత గృహం**

**రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**ఇందిరమ్మ ఇండ్లు అప్పులు చేసి కట్టవద్దు**

**మంత్రి జూపల్లి**

**అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు**

**మంత్రి వాకిటి**



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** తల తాకట్టు పెట్టైనా ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. పేదవాడికి అండగా ఉంటారని, పేదల అభ్యున్నతికి అంకిత భావంతో పాటు పడతారని రాష్ట్ర ప్రజలు నమ్మి ఈ ప్రభుత్వాన్ని బలపరిచిందని, ప్రజల నమ్మకాన్ని తల తాకట్టు పెట్టీ అయిన ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని అన్నారు. ప్రజా ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తోందని, తద్వారా పేదల జీవితాల్లో శాశ్వత మార్పు తీసుకురావడమే లక్ష్యంగా సంక్షేమ కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. బుధవారం వనపర్తి జిల్లాలో పర్యటించి సహచర మంత్రులు రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రెండో ..మిగతా 2లో





# పొల్లు పొల్లు... పొట్టు పొట్టు

**కొట్టుడే కొట్టుడు... దంచుడే దంచుడు**



**రాళ్ళు రువ్వుకొని... కర్రలతో కొట్టుకొని**

**అర్వపల్లిలో రచ్చకెక్కిన రాజకీయం**

**ఎమ్మెల్యే నిర్ణయాలకు అడుగడుగున అడ్డంకులేనా...?**

**కొందరి నేతల కదలికలపై అధిష్టానం సీరియస్**

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజక వర్గం అంటేనే అనేక ఉద్యమాలకు, త్యాగాలకు పుట్టినిల్లుగా పేరుగాంచిన విషయం తెలిసిందే. అదే ఉద్యమ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకొని తుంగతుర్తి నియోజక వర్గ ప్రజల గుండెల్లో నాటుకుపోయిన నేత, తెలంగాణ ఉద్యమ కారులు, తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్. ఆయన ఉద్యమ స్ఫూర్తి, పట్టుదలను గమనించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆయనకు ..మిగతా 2లో

## పరిశుభ్రతతోనే వ్యాధులకు దూరం

**సీజనల్ వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి**

**జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**జగిత్యాల మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్య చర్యలు, డ్రై డే కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్**

**ప్రతి ఇంటిని తనిఖీ చేస్తూ దోమల నివారణ చర్యలు ముమ్మరం చేయాలని అధికారులకు ఆదేశం**

**పరిసరాల పరిశుభ్రతతోనే డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియాకు కట్టడి**



**జగిత్యాల, అక్షిత బ్యూరో:** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి క్షేత్రస్థాయిలో సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ..మిగతా 2లో

## సౌకర్యాలు ఇలా చదువులు సాగేదెలా ?

**అరకొర వసతులతో కొట్టుమిట్టాడుతున్న వరంగల్ పాలిటెక్నిక్ కళాశాల**

**విద్యార్థులు గణం.. సౌకర్యాలు శూన్యం**

**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ పాలిటెక్నిక్ కళాశాలలో మౌలిక సౌకర్యాలు కొరత తీవ్రంగా ఉన్నది. సాంకేతిక విద్యలో రాష్ట్రంలోనే అత్యధిక విద్యార్థులు ఉన్న వరంగల్ పాలిటెక్నిక్ కళాశాల. వందల సంఖ్యలో విద్యార్థులు ఉన్నప్పటికీ సౌకర్యాల్లో మాత్రం అరకొరగా ఉన్నవి ఈ విషయమై చాలా సంవత్సరాలుగా సాంకేతిక విద్యాశాఖకు కళాశాల ప్రిన్సిపాల్ కు విద్యార్థులు విద్యార్థి సంఘాలు అనేక వినతులు సమర్పించుతున్నప్పటికీ 2026 – 27 విద్యా సంవత్సరానికి కల్లా కూడా మౌలిక వసతులు ..మిగతా 2లో



## సౌకర్యాలు ఇలా చదువులు సాగేదెలా ?




**మొదటి పేజీ తరువాయి...**

యూరినల్స్, టాయిలెట్స్, మలమూత్రాలు వెళ్ళేందుకు అవసరమైన సౌకర్యాలు లేవు యూరినల్స్ డోర్స్ సక్రమంగా లేవు, అలాగే బాత్రూమ్స్ లో నీటి సౌకర్యం లేదు, కొత్త వారు ఎవరైనా వాటిలోకి వెళితే నీరు లేక తీవ్ర ఇబ్బందులు గురయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. విరిగిపోయిన టాయిలెట్స్, వాష్రూమ్స్ అనేక బ్రాంచ్లు ఉన్నప్పటికీ సౌకర్యాలు మాత్రం పరిమితంగా ఉన్నాయి. అవి కూడా పూర్తిగా అస్తవ్యస్త పరిస్థితిలో దుర్గంధం వెదగలదు విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. బాలికల కు ప్రత్యేకంగా సౌకర్యాలు కల్పించాల్సిన కళాశాల ఉన్న సౌకర్యాలు కూడా సక్రమంగా లేక ఆడపిల్లలు చెప్పుకోలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా కళాశాల ప్రిన్సిపల్ సాంకేతిక విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి వరంగల్లో నిర్వహిస్తున్న పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల సౌకర్యార్థం మౌలిక వసతులు కల్పించవలసిందిగా ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు విద్యార్థి సంఘం నాయకులు సాంకేతిక విద్యాశాఖకు తెలిపారు.

## పరిశుభ్రతతోనే వ్యాధులకు దూరం



**మొదటి పేజీ తరువాయి...**

బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.బుధవారం జగిత్యాల మున్సిపల్ పరిధిలోని 8వ వార్డును సందర్శించిన జిల్లా కలెక్టర్ పారిశుద్ధ్య నిర్వహణ, డ్రై డే కార్యక్రమాలు, యాంటీ లార్వా చర్యలు, ఫీవర్ సర్వేలు, దోమల నివారణ చర్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. పలు వార్డుల ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బందితో మాట్లాడి చేపడుతున్న చర్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూలి

జిల్లాలో డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా వంటి సీజనల్ వ్యాధులను పూర్తిగా అదుపులోకి తీసుకు రావాలంటే ప్రతి ఇంటిని పరిశీలించడం అత్యంత అవసరమన్నారు.

ఇళ్లలో పాత టైర్లు, కూలర్లు, పూల కుండీలు, కొబ్బరి చిప్పలు, ఖాళీ సీసాలు, నీరు నిల్వ ఉండే పాత్రలు వంటి వాటిని గుర్తించి వెంటనే తొలగించాలని ఆదేశించారు. దోమల లార్వా పెరిగే ప్రాంతాల్లో యాంటీ లార్వా స్ప్రేలు, ఆయిల్ బాల్స్ వినియోగించాలని సూచించారు. ప్రతి రోజు డ్రై డే కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని, ఫీవర్ సర్వేలను నిరంతరం కొనసాగిస్తూ జ్వర లక్షణాలు ఉన్న వారిని వెంటనే పరీక్షలకు పంపించాలని తెలిపారు. ఫీల్డ్ స్థాయిలో జరుగుతున్న వాస్తవ పరిస్థితులనే నివేదికలుగా సమర్పించాలని, తప్పుడు సమాచారం ఇవ్వకుండా అధికారులు బాధ్యతా యుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.

ప్రజల్లో పరిశుభ్రతపై మరింత అవగాహన కల్పించాలని, “మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం -- సీజనల్ వ్యాధులను దూరం చేద్దాం” అనే సందేశాన్ని ప్రతి ఇంటికి చేరేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. చెత్త సేకరణ వాహనాలు, మైకింగ్ ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. అలాగే వీధి ఆహార విక్రేతల వద్ద పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, పరీక్షా కిట్లు, వైద్య సామగ్రి తగినంత అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, డిప్యూటీ డియంహెచ్ఓ. శ్రీనివాస్, డా.జైపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, సంబంధిత శాఖల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పొల్లు పొల్లు... పొట్టు పొట్టు

**మొదటి పేజీ తరువాయి...**

తుంగతుర్తి శాసన సభ్యులుగా పోటీ చేసే అవకాశం కల్పించింది. దీన్ని గుర్తించిన నియోజక వర్గ ప్రజలు సుమారు 52 వేల పైచిలుకు మెజారిటీతో గెలిపించారు.అందుకోసం ప్రజల ఆకాంక్షల మేరకు, వారి రుణం తీర్చుకునేలా సీఎం రేవంత్ రెడ్డి అనుచరుడిగా పేరొందిన ఆయన నేడు నియోజక వర్గాన్ని అంచెలంచెలుగా అభివృద్ధిలో ముందుకు తీసుకెళుతున్న విషయం ప్రజలు తెలుసు. అయినప్పటికీ కొందరు స్థానిక నేతలు రెండు, మూడు గ్రూపులుగా ఏర్పడి ఆ ఎమ్మెల్యే మన కనుసన్నల్లోనే పని చేయాలనే దురుద్దేశంతో కొందరిని ఆయనపై ఉసురు గొలిపి ఒక ఎమ్మెల్యేగా ఆయన తీసుకునే ప్రతి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తుండటాన్ని వారు దిన చర్యగా తీసుకున్నట్లు కనిపిస్తోంది. దీన్ని నియోజక వర్గ ప్రజలతో పాటు అధికార పార్టీ నేతలు, కార్యకర్తలు జీర్ణించుకోలేక పోతున్నారనేది బహిరంగ చర్చ సాగుతోంది. అదే కోణం నేడు రోడ్లపైకి వచ్చి రాళ్ళు రువ్వుకొని, కర్రలతో కొట్టుకునే పరిస్థితి వరకు తీసుకొచ్చిందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇందుకోసం కొందరి అగ్ర నేతల పేర్లు చెప్పుకొని బయట చలామణి అవుతూ ఈ ఘర్షణలకు కారకులవుతున్నారనీ బయట చర్చించు కుంటున్నట్లు తెలుస్తోంది.



ముఖ్యంగా గ్రూపులకు ఎటువంటి సంబంధం లేని అగ్రనేతలు జిల్లా మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, దివంగత నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి, కోమటిరెడ్డి బ్రదర్స్ తో పాటు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిల పేర్లను వాడుతూ ఎవరికి వారే వర్గాలుగా విభజించుకొని అధికార పార్టీ ఎమ్మెల్యే మందుల సామెల్ పై స్థానిక నాయకులు తిరుగుబాటు ధోరణి ప్రదర్శిస్తుశీడటం పట్ల ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సామెల్ ఎమ్మెల్యే అయి నెలలు కూడా గడవక ముందే ఆయన అన్ని రంగాల్లో బదనాం చేసే పనిలో పడ్డట్లు కొన్ని విషయాలు కూడా బయటకు వచ్చిన సందర్భాలు లేకపోలేదు. దీనితో ఆయన చాలా సందర్భాల్లో కొందరు స్థానిక నేతలను హెచ్చరించి పంపించారు.దీని ప్రతిగా నియోజక వర్గంలోని ప్రతి మండలంలో గ్రూపులుగా ఏర్పడి ఎమ్మెల్యే అనే స్థానికి అవమాన పరిచేలా కొన్ని గ్రామాల్లోకి వెళ్లనీయకుండా రోడ్డుపై ధర్నాలు, రాస్తారోకోలు చేసిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ప్రజల సంక్షేమ అభివృద్ధియే ఆకాంక్షగా కొన్ని గ్రామాలకు ఎమ్మెల్యే వెళ్లినప్పుడు ముందే ఏర్పాటు చేసుకున్న గ్రూపు కార్యకర్తలను ఆయనతో పాటు ఆయన వెంట ఉన్న నేతలను టార్గెట్ చేస్తే భౌతిక దాడులకు దిగిన సందర్భాలు సైతం ఆధారితంగా కనిపిస్తున్నట్లు సొంత నేతలే వాపోతున్నారు.

**పదవులు తెచ్చిన తంటా ఆగేదెప్పుడో**

నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీలో తాము సీనియర్లమని చెప్పుకుంటూ తిరుగుతున్న కొందరు స్థానిక నేతలు కేవలం తమ వ్యక్తిగత స్వార్థం కోసం తప్ప ప్రజల అభివృద్ధిపై ఏమాత్రం పట్టించుకున్న పాపాన లేదనీ, ఎమ్మెల్యే అభివృద్ధిపై రేయనక పగలనక నియోజకవర్గం చుట్టూ సుడిగాలిలా తిరుగుతుంటే గ్రూపు తగాదాలతో కొందరు నేతలు ఎమ్మెల్యేను అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

ఈ దాడులు ఢిల్లీ పెద్దలు తీవ్రంగా పరిగణిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అంతే కాకుండా ఈ దాడులను ప్రోత్సహించే నేతలు ఎవరనే దానిపై కూడా ఆరా తీస్తున్నారని సమాచారం. అంతేగాక మరో రెండేళ్లలోనే సాధారణ ఎన్నికలు రానుండడంతో అధిష్టానం

ఏ మేరకు నిర్ణయం తీసుకోనుందో అప్పటి వరకు వేచి చూడక తప్పదు.

# తల తాకట్టు పెట్టైనా హామీలను నెరవేరుస్తాం

**మొదటి పేజీ తరువాయి...**

విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను గుడిసెల్లో నివసించే పేద కుటుంబాలకు ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తోందని, పేదల జీవితాల్లో శాశ్వత మార్పు తీసుకురావడమే లక్ష్యంగా సంక్షేమ కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. గుడిసెల్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు శాశ్వత గృహం కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి విడతల వారీగా ఇళ్లను మంజూరు చేస్తూ, రాష్ట్రంలో గృహరహితులు లేని తెలంగాణగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడతలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని, రెండో విడతలో మూడు లక్షల 50 వేల ఇండ్లు మొత్తంగా 8 లక్షల ఇండ్లు పేదలకు కట్టిస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియలో పేదలు ఒక్క రూపాయి లంచం ఇవ్వకుండా అత్యంత పారదర్శకంగా వారి ఖాతాలోనే డబ్బులు పడే విధంగా అమలు చేస్తున్నామని ఇది ఎంతో గొప్ప విషయమని తెలిపారు. హైదరాబాద్ నుంచి బటన్ నొక్కితే నేరుగా డబ్బులు లబ్ధిదారుల ఖాతాల్లో పడుతున్నాయని తెలిపారు. ఇంతకు ముందు ఇళ్ల నిర్మాణం చేపట్టి ప్రస్తుతం అసంపూర్తిగా ఉన్న ఇండ్లకు సైతం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్షాలు మతి భ్రమించి మాట్లాడుతున్నాయని, గత ప్రభుత్వం 8.21 లక్షల కోట్ల అప్పు భారం మోపినప్పటికీని గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే రాష్ట్రాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే రైతును రాజు చేయాలనే సంకల్పంతో



రైతులందరికీ 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేశామని తెలిపారు. పెట్టుబడి సాయం కింద రైతులకు ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున 9,300 కోట్లు రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు చెప్పారు. రైతులు పండించిన సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ కూడా అందిస్తున్నట్లు తెలియజేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో డ్వాక్రా మహిళా సంఘాలకు రూ.63 వేల కోట్లు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసినట్లు తెలియజేశారు. ఇక ఉద్యోగాల విషయానికొస్తే ఇప్పటికే 72,000 ఉద్యోగాలను భర్తీ చేశామని త్వరలోనే మరో 22 వేల ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. వనపర్తి నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు మేఘారెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. పేద ప్రజలకు కుటుంబ సభ్యుడిగా ఉండి అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటూ ఎమ్మెల్యే ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. మేఘారెడ్డి నాయకత్వంలో వనపర్తి నియోజకవర్గానికి కేవలం ఇందిరమ్మ ఇండ్లకే రూ.275 కోట్లు వెచ్చించడం జరుగుతుందని తెలిపారు. వనపర్తికి రెండో విడతలో భాగంగా 2000 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు కోరిన విధంగా వనపర్తి నియోజకవర్గంలో సబ్ రిజిస్టర్ భవనాన్ని మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా వనపర్తి నియోజకవర్గ కేంద్రంలో జర్నలిస్టుల కోరిక మేరకు ప్రెస్ క్లబ్ భవనం సైతం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక, మట్టి విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, వీటి విషయంలో పేదలను ఇబ్బంది పెట్టకుండా ఉచితంగా ఇవ్వాలని ఆదేశించారు. రెండో విడతలో ఎంపికైన లబ్ధిదారులు వెంటనే గృహ నిర్మాణ పనులను ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోందన్నారు. గుడిసెల్లో నివసిస్తున్న పేదలకు శాశ్వత నివాసం కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. వనపర్తి నియోజకవర్గ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని చెప్పారు. వనపర్తి నియోజకవర్గానికి మరో రెండు వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని మంత్రికి కోరారు. అనంతరం మంత్రులు అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్, జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, వనపర్తి మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే డబ్లింగ్ పనులకు త్వరగా భూసేకరణ పూర్తి చేయాలి

**అధికారులను ఆదేశించిన**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



**గద్వాల అక్షిత న్యూస్:** రైల్వే డబ్లింగ్ పనులకు జిల్లా పరిధిలో కావాల్సిన భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

కేంద్ర ప్రభుత్వ ఇరిగేషన్ మరియు రైల్వే లైన్ పనులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియపై బుధవారం ఢిల్లీ నుంచి ఉన్నతాధికారులు సంబంధిత జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పాల్గొనగా జోగులాంబ గద్వాల కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి వీసీలో పాల్గొన్నారు.



ఈ సందర్భంగా వీసీ అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ మహబూబ్ నగర్ నుంచి డోన్ వరకు చేపడుతున్న డబ్లింగ్ రైల్వే లైన్ పనులకు జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలో 104 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉందన్నారు. ఇప్పటికే సంబంధిత రైతుల నుంచి భూసేకరణ ప్రక్రియ చివరి దశకు చేరుకున్నందున త్వరలోనే అవార్డు పూర్తి చేయాలన్నారు. అవార్డు పూర్తికాగానే రైల్వే అధికారులకు ఈ భూమిని అప్పగించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ సమావేశంలో భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్ పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యాలే తొలి ప్రాధాన్యం : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ అక్షిత ప్రతినిధి, జూలై 8:** ప్రజలకు అవసరమైన రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల కల్పనకే తొలి ప్రాధాన్యం అని, సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. బుధవారం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని జనప్రియ టౌన్షిప్‌లో చాలా కాలంగా నెలకొన్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా కీలక అడుగు పడింది. రూ.1.60 కోట్ల నిధులతో చేపట్టనున్న బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి, మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జనప్రియ టౌన్షిప్‌తో పాటు పరిసర కాలనీల ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా డ్రైనేజీ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వర్షాకాలంలో మురుగునీరు నిల్వ ఉండటం, రాకపోకలకు ఆటంకం కలగడం, దోమలు వ్యాప్తి చెందడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని రూ.1.60 కోట్ల వ్యయంతో బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. బాక్స్ డ్రైన్ నిర్మాణం పూర్తయిన అనంతరం వర్షపు నీరు, మురుగునీటి పారుదల సక్రమంగా జరిగి జనప్రియ టౌన్షిప్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు శాశ్వత ఉపశమనం లభిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జనప్రియ టౌన్షిప్ కాలనీ వాసులు, బిఆర్ఎస్ స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డయాబెటిక్ క్యాంప్, గర్భిణీ లకు బ్రెడ్ పంపిణీ

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** బుధవారం రోజు పిఎంజెఎఫ్ ఇమ్మీడియట్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ మదన్ మోహన్ రేపాల జన్మదిన సందర్భంగా సత్తుపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన డయాబెటిక్ క్యాంప్ లో 60 మంది కి షుగర్, బి.పిపరీక్షలు నిర్వహించి, సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో ఇటీవల ప్రసవించిన మహిళలకు బ్రెడ్ పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్ జి.ఇ.టి. మందపాటి ప్రభాకర్ రెడ్డి,చార్టర్ ప్రెసిడెంట్ లయన్ కొత్తూరు సత్యనారాయణ, పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ తోట రమేష్ , డిస్ట్రిక్ట్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ లయన్ జంగా సత్యనారాయణ,జెడ్ సి గోగడ రమేష్, ప్రెసిడెంట్ లయన్ దాసరి ఉమా మహేశ్వర రెడ్డి, ప్రెసిడెంట్ ఎం. అనిల్, లయన్ ఎస్ డి. సలీం, లయన్ షేక్. వలీ, లయన్ మిద్దె శ్రీను, లయన్ తులసి ప్రసాద్, గాదె చందు, రాంబాబు, పాషా ( రాఘువేంద్ర ల్యాబ్) సెక్రటరీ లయన్ చల్లగుండ్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు. డయాబెటిక్ క్యాంప్ నిర్వహణకు సహకరించిన డాక్టర్ హరీష్ కి క్యాంప్ లో పాల్గొన్న మెడికల్ సిబ్బందికి, కమల్ మెడికల్ యాజమాన్యానికి,జెడ్ సి గోగడ రమేష్ కి హాజరైన లయన్ సభ్యులకు లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తుపల్లి పిఎస్ టి ల తరపున అందరికి ధన్యవాదాలు తెలిపారు.









# సత్తుపల్లి పట్టణంలో ఘనంగా మాజీ సిఎం డాక్టర్ వైయస్ఆర్ జయంతి



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** దివంగత నేత,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 77 వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దివంగత నేత వైయస్ రాజశేఖర రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి ,సంక్షేమ పథకాలను గుర్తు చేశారు.వైఎస్ ఆర్ దేశంలో ఎందరో నేతలకు ఆదర్శంగా నిలిచారంటూ కొనియాడారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ యండి రెహానా బేగం కమల్ పాషా,వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు,సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి,సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహా రావు, సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు, సత్తుపల్లి పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,మహిళా కాంగ్రెస్ నేతలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల వినూత్న నిరసన

**రహదారి మధ్యలో కరెంటు స్తంభం ఉండడం పట్ల ఆగ్రహం**

**నడిరోడ్డుపై క్రికెట్, కబడ్డీ ఆడి నిరసన వ్యక్తం చేసిన బిఆర్ఎస్ నాయకులు**

**కరెంటు పోల్ ను వెంటనే తొలగించాలని డిమాండ్**







**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:** అధికారులు నిర్లక్ష్యంగా రోడ్డు మధ్యలో ఉన్న స్తంభంను తొలగించకుండా నూతన రోడ్డు వేశారని ఆరోపిస్తూ రహదారిపై క్రికెట్ , కబడ్డీ ఆడి బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలియజేశారు..

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారి అయిన సుభాష్ కాలనీ,రామ్ నగర్, జంగేడు,కాశీంపల్లి లను కలుపుతూ వేసిన రహదారి మధ్యలో కరెంట్ స్తంభం ఉండడం పట్ల బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.. మున్సిపాలిటీ ఎలక్షన్స్ సమయంలో హడావిడిగా రోడ్డు వేసిన అధికారులు దారి మధ్యలో ఉన్న కరెంటు స్తంభాన్ని అలానే ఉంచారని ఆరోపించారు.. దీంతో ఈ ప్రాంతంలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తూ కరెంటు పోల్ దగ్గర క్రికెట్ ,కబడ్డీ ఆడి బీఆర్ఎస్ నాయకులు వినూత్నంగా నిరసన కార్యక్రమం చేపట్టారు..ఇప్పటికైనా అధికారులు స్పందించి కరెంటు స్తంభాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక
గురువారం | 09| జూలై| 2026

# జిల్లా ప్రధాన న్యాయమూర్తికి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కలెక్టర్



**గద్వాల అక్షిత న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కళ్యాణ చక్రవర్తిని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ బుధవారం ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తికి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

## వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

## డీసీసీ అధ్యక్షులు, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి



**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి 77వ జయంతి సందర్భంగా హనుమకొండ డీసీసీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, డీసీసీ అధ్యక్షులు, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ ఎంపీ కావ్య మాట్లాడుతూ,ప్రజల సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్ పాలన సాగిందన్నారు. రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళల అభ్యున్నతి కోసం ఇందిరమ్మ ఆశయాలకు అనుగుణంగా ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన గొప్ప నాయకుడిగా వైఎస్సార్ చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. అనంతరం రైతు భరోసా నిధుల విడుదల సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని వైఎస్సార్‌కు నివాళులు అర్పించారు.

# రామన్నపేట నూతన ఎస్ఐ సతీష్ గోపాతికి కల్లుగీత కార్మిక సంఘం ఘన స్వాగతం



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** రామన్నపేట పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన సతీష్ గోపాతి ని కల్లుగీత కార్మిక సంఘం రామన్నపేట మండల కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు కల్లుగీత కార్మికుల సమస్యల పట్ల సానుభూతితో వ్యవహరించి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఎస్ఐని కోరారు. దీనికి స్పందించిన ఎస్ఐ సతీష్ గోపాతి మాట్లాడుతూ, చట్టపరిధిలో కల్లుగీత కార్మికులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర రవీందర్, జిల్లా సహాయ కార్యదర్శి భావండ్లపల్లి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు కూనూరు మల్లేశం, మునికుంట్ల లెనిన్, మండల నాయకులు బాలగోని నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మంచి పనులన్నిటినీ వ్యతిరేకించడం బీఆర్ఎస్ నైజం

## ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ ,అక్షిత న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని వ్యతిరేకించడం బీఆర్ఎస్ పార్టీ నైజం అని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకత్వంపై పలు ఆరోపణలు చేశారు. తెలంగాణలో అభివృద్ధి జరిగితే, ప్రజలకు లాభం కలిగితే కల్వకుంట్ల కుటుంబ సభ్యులు విమర్శలు చేయడమే కాకుండా నిరాధార ఆరోపణలు చేస్తూ రాజకీయ లాభం పొందాలని చూస్తున్నారని ఆయన విమర్శించారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మూసీ నది ప్రక్షాళన, రైతులకు బోనస్ వంటి అనేక కార్యక్రమాలపై కూడా బీఆర్ఎస్ అనవసరంగా రాద్దాంతం చేస్తోందని విమర్శించారు. 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసినప్పటికీ బీఆర్ఎస్ నాయకులకు బాధే మిగిలిందని పేర్కొన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణం, డిజైన్ మార్పులు అన్నీ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగాయని, అదే సమయంలో అది కుంగిపోయింది అని ఆయన ఆరోపించారు. ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారం మేడిగడ్డ ప్రాంతం భారీ బ్యారేజ్ నిర్మాణానికి అనుకూలం కాదని స్పష్టం అయిందని తెలిపారు. ప్రస్తుతం బలవంతంగా నీటిని నిల్వ చేస్తే 44 గ్రామాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వేలాది మంది ప్రాణాలను పణంగా పెట్టి రాజకీయాలు చేయడం కాంగ్రెస్ విధానం కానేకాదని ఆయన స్పష్టం చేశారు. నాగార్జునసాగర్, పోచంపాడు, శ్రీశైలం వంటి ప్రాజెక్టులను నిపుణుల సూచనలతో కాంగ్రెస్ నిర్మించిందని గుర్తుచేశారు. మహారాష్ట్రతో 152 మీటర్ల ఒప్పందం చేసుకుని రాజ్‌భవన్‌లో వేడుకలు జరుపుకున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, ప్రధాని మోదీతో సాన్నిహిత్యం కూడా అదే పార్టీ పెంచుకుందని అన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి ముంపు సమస్యను తగ్గించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. హరీష్ రావు రాజీనామా డ్రామాలు ఆడుతున్నారని, పార్టీ భవిష్యత్తు మార్పులను దృష్టిలో ఉంచుకుని ఇతర పార్టీల వైపు చూస్తున్నారని ఘాటుగా విమర్శించారు. కేటీఆర్, హరీష్ రావు సిద్ధిపేట, సిరిసిల్లలను వదిలి తెలంగాణ లోని ఇతర నియోజకవర్గాల్లో పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను అసెంబ్లీకి రావాలని, కాళేశ్వరం ప్రాజెక్టుపై తాము బహిరంగ చర్చకు సిద్ధమని ప్రకటించారు. బీఆర్ఎస్ వాదనలు సబబైతే కాళేశ్వరం నిర్వహణ బాధ్యతలను మూడు సంవత్సరాల పాటు ఆ పార్టీకి అప్పగించేందుకు కూడా ప్రజా ప్రభుత్వం సిద్దంగా ఉందని తెలిపారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ నుంచి బయటకు వచ్చి ప్రజల సమస్యలపై స్పందించాలని, దొంగ ఆరోపణలు మానేసి రాష్ట్ర ప్రయోజనాల కోసం ముందుకు రావాలని యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

# మాడిఫైడ్ సైలెన్సర్లపై మహబూబ్ నగర్ ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక తనిఖీలు




**మహబూబ్ నగర్ అక్షిత న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు జిల్లాలో శబ్ద కాలుష్యాన్ని నివారించడం, ప్రజలకు ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించడం లక్ష్యంగా సౌండ్ పొల్యూషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా నేడు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక వాహన తనిఖీలు చేపట్టారు. తనిఖీల సందర్భంగా షోరూమ్ నుండి వాహనంతో వచ్చిన సైలెన్సర్‌ను తొలగించి, అధిక శబ్దం వచ్చే విధంగా మార్పులు చేసిన సైలెన్సర్లతో వాహనాలు నడుపుతున్న ఇద్దరు వాహనదారులను గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారికి శబ్ద కాలుష్యం వల్ల ప్రజలకు కలిగే అసౌకర్యాలు, ప్రమాదాలు మరియు చట్టపరమైన పరిణామాలపై కౌన్సిలింగ్ నిర్వహించి, మోటారు వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు విధించారు. అనంతరం వాహనాలకు అమర్చిన నిబంధనలకు విరుద్ధమైన సైలెన్సర్లను తొలగించి, నిబంధనలకు అనుగుణంగా వాహనాలను మాత్రమే వినియోగించాలని సూచించారు.

ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె.రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, కొంతమంది యువకులు తమ వాహనాలకు కంపెనీ అమర్చిన సైలెన్సర్ల స్థానంలో అధిక శబ్దం వచ్చే మాడిఫైడ్ సైలెన్సర్లను అమర్చుకొని రోడ్లపై సంచరిస్తూ శబ్ద కాలుష్యానికి కారణమవుతున్నారని తెలిపారు. ఇటువంటి చర్యలు ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగించడంతో పాటు వృద్ధులు, చిన్నారులు, విద్యార్థులు, రోగులు మరియు సాధారణ ప్రజలను భయాందోళనలకు గురిచేస్తాయని పేర్కొన్నారు. అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లతో వాహనాలు నడిపే వారిపై జిల్లా వ్యాప్తంగా నిరంతరం ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు తమ వాహనాలకు కంపెనీ నిర్దేశించిన సైలెన్సర్లనే ఉపయోగించి, శబ్ద కాలుష్యాన్ని నివారించేందుకు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.

# ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించిన వేదం పాఠశాల విద్యార్థులు...

## ప్రభుత్వ సేవలు,స్థానిక పాలనపై అవగాహన...



**లోకేశ్వరం, జూలై 8 అక్షిత న్యూస్ :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలను వేదం పాఠశాల విద్యార్థులు ప్రధానోపాధ్యాయుడు దడిగె రమేష్,ఆధ్వర్యంలో మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా మండల రెవెన్యూ కార్యాలయంలో ఆర్ ఐ లలిత,మండల అభివృద్ధి కార్యాలయం, ఎంపీడీవో రామకృష్ణ,వ్యవసాయ శాఖ కార్యాలయాలను పరిశీలించి అక్కడి పనితీరును తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా అధికారులు, కార్యాలయ సిబ్బంది విద్యార్థులకు గ్రామ పాలన, ప్రజలకు అందించే ప్రభుత్వ సేవలు,సంక్షేమ పథకాల అమలు,జనన--మరణాల నమోదు,పన్నుల వసూలు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా తదితర అంశాలపై వివరించారు.

విద్యార్థులు కార్యాలయాల్లోని వివిధ విభాగాలను పరిశీలించి, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను ప్రత్యక్షంగా వీక్షించారు. అనంతరం గ్రామంలోని పారిశుద్ధ్య చర్యలు,నీటి వనరుల పరిరక్షణ,పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.

ఈ విద్యా పర్యటన ద్వారా స్థానిక స్వపరిపాలన వ్యవస్థ పనితీరు, ప్రభుత్వ కార్యాలయాల బాధ్యతలు, పౌరులుగా తమ కర్తవ్యాలపై విద్యార్థులు విలువైన అవగాహన పొందారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యత,నాయకత్వ లక్షణాలు, ప్రజాసేవల పట్ల ఆసక్తిని పెంపొందిస్తాయని ఉపాధ్యాయులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దడిగె రమేష్,గంజాయి పోశెట్టి, రవీందర్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణే లక్ష్యంగా పనిచేయాలి..

## జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

### సీజనల్ వ్యాధుల నియంత్రణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్




**జగిత్యాల అక్షితబ్యూరో:** సీజనల్ వ్యాధుల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో వ్యాధుల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.

వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణ చర్యలపై ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, వైద్యశాఖ అధికారులతో మంగళవారం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ..లి జిల్లాలో డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా వంటి సీజనల్ వ్యాధులను పూర్తిగా అదుపులోకి తీసుకురావడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ఇంటింటా సర్వేలు, ఫీవర్ సర్వేలను నిరంతరం నిర్వహించాలని ఆదేశించారు.

ఈ ఏడాది తక్కువ వర్షపాతం నమోదైన నేపథ్యంలో డెంగ్యూ వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల ముప్పు ఎక్కువగా ఉండే అవకాశమున్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

"మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే జ్వరం రాదు" అనే సందేశం ప్రతి ఇంటికి చేరేలా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

ఫీల్డ్ స్థాయి వాస్తవ పరిస్థితులనే నివేదికల రూపంలో అందించాలని, అనవసరంగా తప్పుడు నివేదికలు సమర్పించడం సరికాదని స్పష్టం చేశారు.

దోమలు ఎంతో త్వరగా వ్యాప్తి చెందుతాయి.. వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనే విధంగా కార్యాచరణ ఉండాలని అన్నారు.

ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి క్రమం తప్పకుండా సర్వేలు నిర్వహించాలని, ఇక పై డ్రై డే కార్యక్రమాలను కేవలం శుక్రవారం మాత్రమే కాకుండా ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ప్రతి ఇంటిలో పాత టైర్లు, కూలర్లు, పూల కుండీలు, ఖాళీ సీసాలు, ఇతర నీరు నిల్వ ఉండే వస్తువులను క్షేత్రస్థాయిలో పరిశీలించి లార్వా పెరిగే ప్రదేశాలను గుర్తించాలని తెలిపారు. ఎంపీడీవోలు, మున్సిపల్ అధికారులు స్వయంగా ఫీల్డ్ లో పర్యటిస్తేనే ఇటువంటి ప్రదేశాలను గుర్తించగల మన్నారు.

గ్రామంలో లేదా పట్టణంలో ఒక్క ఇల్లు, ఒక్క ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేసినా అక్కడి నుంచే సీజనల్ వ్యాధులు ప్రారంభమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

ప్రతిరోజూ కనీసం 30 శాతం గృహాలను కవర్ చేస్తూ తనిఖీలు నిర్వహించాలని సూచించారు.

జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, మెడికల్ కిట్లు, పరీక్షా సామగ్రి తగినంత నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

గ్రామాలు, పట్టణాల్లో వీధి ఆహార విక్రేతలకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు వారి వ్యాపార ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా అవగాహన కల్పించాలని సూచించారు.

ఇళ్లలో నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి మ్యాపింగ్ చేయాలని, నీరు నిల్వ లేకుండా వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

అధికారులు సమర్పించే నివేదికలకు, క్షేత్రస్థాయి పరిస్థితులకు వ్యత్యాసం ఉండకూడదని, స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించాలని సూచించారు.

ప్రజలకు ఆరోగ్యం, పరిశుభ్రత, దోమల నివారణ చర్యలపై గ్రామాలు, పట్టణాల్లో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని తెలిపారు.

కరపత్రాలు, చెత్త సేకరణ వాహనాల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించి, అనుమానితుల నుంచి రక్త నమూనాలు సేకరించి పరీక్షల కోసం పంపించాలని ఆదేశించారు.

# వర్షాకాల నేపథ్యంలో సంసిద్ధంగా జిల్లా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డిఆర్ఎఫ్) బృందం

## అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు సిద్ధంగా ఉండాలి

### జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే





**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వరదలు, అగ్నిప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు ఆర్.ఐ ఆధ్వర్యంలో 12 మంది సభ్యులతో కూడిన జిల్లా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డి ఆర్ ఎఫ్) బృందం పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పరిధిలోని నాంపెల్లి గ్రామ చెరువులో భారీ వర్షాలు, వరదలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో చేపట్టాల్సిన సహాయక చర్యలపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొన్నారు.

ఈసందర్భంగా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సభ్యులతో కలిసి రెస్క్యూ బోటులో ప్రయాణించి, సహాయక చర్యల నిర్వహణను పరిశీలించారు. అనంతరం డి ఆర్ఎస్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేస్తూ అత్యవసర పరిస్థితులు ఎదురైన వెంటనే వేగంగా స్పందించి ప్రజల ప్రాణాలను రక్షించేలా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... వర్షాకాలంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాలు, వరదలు, అగ్నిప్రమాదాలు, ఇతర ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు జిల్లా పోలీసులతో పాటు జిల్లా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందం కూడా తక్షణమే సహాయక చర్యలకు సిద్ధంగా ఉంటుందని తెలిపారు.

జిల్లా డి ఆర్ ఎస్ బృందం వద్ద రెస్క్యూ బోటు, మోటార్, మెడికల్ స్ట్రెచర్, లైఫ్ జాకెట్లు, లైఫ్ బాయ్స్, వుడ్ కట్టర్ యంత్రాలు తదితర ఆధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం, డి ఆర్ ఎస్ బృందం 24ఐ7 అందుబాటులో ఉంటుందని చెప్పారు.

ఎవరైనా ఆపదలో ఉన్నట్లు గమనించినా లేదా సహాయం అవసరమైనా వెంటనే స్థానిక పోలీసు అధికారులకు సమాచారం అందించాలని, సమాచారం అందిన వెంటనే సహాయక చర్యలు ప్రారంభిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు..

గత ఏడాది వర్షాకాలంలో వరదల సమయంలో, అలాగే గణేష్ నిమజ్జనాల సందర్భంగా వివిధ అత్యవసర పరిస్థితుల్లో జిల్లా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సిబ్బంది సమయోచితంగా స్పందించి ప్రజలకు అందించిన సేవలను అభినందించారు. అదే సేవా స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా అప్రమత్తంగా ఉంటూ ప్రతి అత్యవసర పరిస్థితిలో వేగంగా స్పందించి ప్రజల ప్రాణాలను రక్షించేందుకు కృషి చేయాలని సూచించారు.

ఈకార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాసులు, సి.ఐ వీరప్రసాద్, ఆర్.ఐ అడ్మిన్ సురేష్, ఆర్.ఎస్.ఐ లు సాయి కిరణ్, శ్రావణ్ యాదవ్, ఐ=ఖీ సిబ్బంది పాల్గొన్నారు.

# పుష్పూరులో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం...

## నిధులు మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేసిన రైతులు



**లోకేశ్వరం, జూలై 8 అక్షిత న్యూస్ :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని పుష్పూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులకు గాను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి స్థానిక రైతులు, కాంగ్రెస్ నాయకులు ఘనంగా పాలాభిషేకం చేశారు. ముధోల్ మాజీ శాసనసభ్యులు జి. విట్టల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, పుష్పూరు గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే నిధుల మంజూరులో సహకరించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావులకు రైతులు ధన్యవాదాలు తెలియజేశారు. ఖానాపూర్ శాసనసభ్యులు, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మా బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు సర్పంచ్ సంగేమ్ నరసన్న,వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు,పుష్పూరు సర్పంచ్ సంగేమ్ నరసన్న, మాజీ ఎంపీటీసీ గన్ను సుధాకర్ రెడ్డి,వీడీసీ చైర్మన్ మల్లికార్జున రెడ్డి,వీడీసీ క్యాషియర్ గణేష్ పటేల్, వార్డు మెంబర్ రావుల నర్సారెడ్డి,రాజేందర్,నిమ్మ శివన్న, ధర్మాబాద్ లింగారెడ్డి, గుండ్ల పోశెట్టి,రావుల సదానంద రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ టీ యూ టీ ఎస్ త్రిపురారం మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం




**త్రిపురారం అక్షిత న్యూస్:** ఎస్ టీ యూ టీ ఎస్ త్రిపురారం మండల శాఖ అధ్యక్షులు కడారు శ్రీను ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా (ూఖఖీూ) నాయకులు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యలపై తక్షణమే స్పందించి, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాడే ఉపాధ్యాయ సంఘం (ూఖఖీూ)అని పేర్కొన్నారు. ఉపాధ్యాయ సంఘాల చరిత్రలో 80 వసంతాలు పూర్తి చేసుకున్న తొలి, ఏకైక ఉపాధ్యాయ సంఘంగా( ూఖఖీూ )విశిష్ట స్థానాన్ని సంపాదించుకుందని తెలిపారు. ఉపాధ్యాయుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, విద్యాభివృద్ధి కోసం(ూఖఖీూ ) నిరంతరం కృషి చేస్తోందని,ప్రతి ఉపాధ్యాయుడు (ూఖఖీూ )సభ్యత్వం స్వీకరించి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సెకండరీ టీచర్స్ ఫెడరేషన్ (ూ×ూఖీ)జాతీయ కౌన్సిల్ సభ్యులు కొనకంచి వీరరాఘవులు,(ూఖఖీూ )నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మురారిశెట్టి రమేష్, జిల్లా ఆర్థిక కార్యదర్శి కొనకంచి వెంకటేశ్వర్లు, త్రిపురారం మండల ప్రధాన కార్యదర్శి రూపావత్ బాలుమహేంద్ర , జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్. రాంసింగ్, అంబటి వీరనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకోటలో ఘనంగా వైస్ జయంతి వేడుకలు



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని బైపాస్ రోడ్డు దగ్గర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైస్. రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా అయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం అయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మదనపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్, కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగారపు బీచ్పల్లి యాదవ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేశి పెంటన్న యాదవ్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పాపయ్య గారి కృష్ణారెడ్డి, కౌన్సిలర్స్ బోయేజ్ , సంజీవుడు, భీమా చంద్రకాంత్, మురళి, కాంగ్రెస్ నాయకులు రామ్మోహన్ రెడ్డి ,సలీం ఖాన్, సుభాష్, తయ్యాబ్, హాఫిజ్, నరేంద్ర సాగర్, రాజు, ముంత లక్ష్మయ్య పాండు, బాలు యాదవ్, వెంకటేష్, పరుశురాములు, ముజీబ్, వెంకటేష్, సోషల్ మీడియా కన్వీనర్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జూలై మొదటి వారంలో ట్రాఫిక్ ప్రత్యేక తనిఖీలు

### మద్యం సేవించి వాహనాలు నడిపిన 226 మంది పట్టివేత

### 9 మందికి జైలు శిక్ష

**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ డివిజన్ పరిధిలో జూలై మొదటి వారంలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మొత్తం 226 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడగా, 82 మంది డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతూ పట్టుబబడినట్లుగా వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ సత్య నారాయణ ఓ ప్రకటనలో తెలిపారు.

పట్టుబడిన వారందరినీ వారి కుటుంబ సభ్యులతో కలిసి పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం గౌరవ రెండవ తరగతి న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిలో 217 మందికి జరిమానా విధించారు.

అదేవిధంగా మరో తొమ్మిది మంది వాహనదారులకు జైలు శిక్ష విధించడం జరిగింది.

ఈ సందర్భంగా వరంగల్ ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ మాట్లాడుతూ, గతంలో ఏదైనా కారణంతో పోలీసు అధికారులు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్లలో ఉన్న మోటార్ వాహనాలను సంబంధిత యజమానులు తమ వాహనాల అసలు పత్రాలను సమర్పించి సంబంధిత అధికారులను సంప్రదించి తిరిగి స్వాధీనం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా నగరంలో నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపడం, వాహనాల సైలెన్సర్లను నిబంధనలకు విరుద్ధంగా మార్చి అధిక శబ్దంతో నడపడం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కూడా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ప్రత్యేక తనిఖీల కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు కోడూరు సుజాత, పిట్టల వెంకన్న, కూజా ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక దందాకు అధికారుల అండదండలు?

### అక్రమ ఇసుక రవాణాను ఆపరు, ఎవరన్న ఆపితే పట్టించుకోరు

### అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని కలిసిన బిఆర్ఎస్ నేతలు



**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:** అక్రమ ఇసుక దందాను అరికట్టాల్సిన అధికారులు, వాళ్లకు సహకరించేలా వ్యవహరించడం దారుణమని టేకుమట్ల మండల బిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.. భూపాలపల్లి మున్సిపల్ బి ఆర్ ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ గండ్ర హరీష్ రెడ్డి తో కలిసి టేకుమట్ల మండల బి ఆర్ ఎస్ నాయకులు బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ను కలిశారు. టేకుమట్లలో జరుగుతున్న అక్రమ ఇసుక దందాకు అండగా ఉంటున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ టేకుమట్ల మండలంలోని మానేరు వాగు నుండి రెండు రోజుల క్రితం అక్రమ ఇసుక రవాణా చేస్తున్న లారీలను, జేసీబీ వాహనాలను బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఆధ్వర్యంలో అడ్డుకోవడం జరిగిందని,ఆ వాహనాలను మండల తహసీల్దార్,చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్, టేకుమట్ల సబ్ ఇన్స్పెక్టర్ కు అప్పగించి కేసు నమోదు చేయాలని కోరమన్నారు.కానీ సంబంధిత ఎంమార్వో, సీఐ, ఎస్ఐ లు నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వాహనాలను వదిలిపెట్టడం విడ్డూరమన్నారు.. ప్రజా సంపదను కొల్లగొట్టే వారికీ అధికారులు అండగా ఉండటాన్ని నిరసిస్తూ వారి పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు వారు పేర్కొన్నారు..అదే విధంగా టేకుమట్ల – రాఘవరెడ్డి పేట గ్రామాల మధ్య గల చలివాగు పై బ్రిడ్జి ప్రొటెక్షన్ వర్క్ నాసిరకం మెటీరియల్ వాడుతున్న నేపథ్యంలో బ్రిడ్జికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని,నాణ్యమైన మెటీరియల్ వాడి బ్రిడ్జి యొక్క నిర్మాణ పనులు చేపట్టాలన్నారు..పాత బ్రిడ్జి యొక్క స్టీల్ కూడా సదరు కాంట్రాక్టర్ అమ్ముకోవడం జరిగిందని,ఆ మెటీరియల్ యొక్క నగదు రికవరీ చేయాలన్నారు..ఈ కార్యక్రమంలో టేకుమట్ల మండల బిఆర్ఎస్ నాయకులు సట్ల రవి గౌడ్, ఆకునూరి తిరుపతి,ఆది రఘు,బందెల నరేష్, కొండ్ర ఓదెలు,విజేందర్ రెడ్డి,గువ్వాడి లక్ష్మణ్, జిల్లా నాయకులు ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..



# దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి కారణజన్ముడే

### రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

### వనపర్తి డిసిసి చీఫ్, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అధ్యక్షతన వైయస్ జన్మదిన వేడుకలు



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** మరణించిన కూడా ఇప్పటికి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన కారణజన్ముడు దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమాల పర్యటించేందుకు వచ్చిన రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, స్థానిక శాసనసభ్యులు మేఘా రెడ్డిలతో కలిసి డిసిసి చీఫ్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొన్నారు. దివంగత నేత, ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 77 వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి అధ్యక్షతన జయంతి వేడుకలను నిర్వహించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా లో వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ఆ చిత్రపటానికి రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, స్థానిక శాసనసభ్యులు మేఘా రెడ్డి, వనపర్తి డిసిసి చీఫ్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి లు పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా డిసిసి చీఫ్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ రైతు పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రారంభించిన మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచాయని కొనియాడారు. ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలతో కోట్లాది కుటుంబాలకు భరోసా కల్పించిన గొప్ప నాయకుడుగా చరిత్రను నిలిచిపోయారని గుర్తు చేశారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా ఆయన చూపిన మార్గంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, సాయి చరణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, మాజీ డిసిసి అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కదిరే రాములు, మండలాధ్యక్షులు నక్క రవి కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# ప్రజా భద్రతే పోలీసు లక్ష్యం

**సేవల్లో నాణ్యత,చట్ట అమలులో రాజీ లేదు**

**ఆకతాయిలు, అసాంఘిక శక్తులు, అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా**

**సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు వ్యాప్తి చేసేవారిపై కఠిన చర్యలు**

**విధులు నిర్వహణ, పోలీసు సేవల పట్ల పోలీసు సిబ్బందికి దిశానిర్దేశం**

**జిల్లా ఎస్పీ సునీత రెడ్డి**

**వనపర్తి పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీలు**



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** ప్రజా భద్రతే పోలీసు లక్ష్యం. సేవల్లో నాణ్యత,చట్ట అమలులో రాజీ పడేది లేదని, ప్రజలకు మరింత నాణ్యమైన, పారదర్శక మైన పోలీసు సేవలు అందించడమే లక్ష్యంగా వనపర్తి జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి అన్నారు. బుధవారం మధ్యాహ్నం జిల్లా ఎస్పీ సునిత రెడ్డి వనపర్తి పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ సెంటర్‌ను పరిశీలించి ఫిర్యాదుల స్వీకరణ, బాధితులతో సిబ్బంది వ్యవహరించే తీరు, ఫిర్యాదుల నమోదు, పరిష్కార విధానం, ప్రజలకు అందిస్తున్న సేవలను క్షుణ్ణంగా పరిశీలించారు.

అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాల నిర్వహణ, స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసుల పురోగతి, సీసీ కెమెరాల పనితీరు, సమస్యాత్మక వ్యక్తుల రికార్డులు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది తమ విధి నిర్వహణలో క్రమశిక్షణ, సమయపాలన, బాధ్యతాయుత వైఖరిని పాటిస్తూ ఆధునిక పోలీసింగ్ విధానాలతో ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని సూచించారు.

తనిఖీ సందర్భంగా వనపర్తి పట్టణ ఎస్సై హరిప్రసాద్‌కు పోలీస్ స్టేషన్‌లో ప్రజలకు అందించే సేవల్లో మరింత నాణ్యత పెంపొందించడంతో పాటు, పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని, స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని, స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, సిబ్బంది ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ స్పందనాత్మక పోలీసింగ్‌ను అమలు చేయాలని జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ పోలీస్ శాఖ అత్యున్నత బాధ్యత అని అన్నారు. ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించి బాధితులకు న్యాయం, భరోసా కల్పించడం పోలీస్ శాఖ ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. ప్రజలు పోలీస్ శాఖపై ఉంచిన విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే విధంగా ప్రతి అధికారి ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. అక్రమ రవాణా, గంజాయి, మాదక ద్రవ్యాలు, అసాంఘిక కార్యకలాపాలు, చోరీలు వంటి నేరాలపై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా కొనసాగిస్తోందని తెలిపారు. వీటికి పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఆకతాయిలు, ఈవ్‌టీజింగ్‌కు పాల్పడే వ్యక్తులు, ప్రజలకు ఇబ్బందులు కలిగించే అసాంఘిక శక్తులపై ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు. మహిళలు, విద్యార్థినులు, ప్రజలు నిర్భయంగా సంచరించే వాతావరణం కల్పించేందుకు షీ టీమ్స్, ప్రత్యేక పోలీసు బృందాలు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నాయని పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికల్లో అసత్య ప్రచారాలు, తప్పుడు వార్తలు, వదంతులు, ప్రజలను రెచ్చగొట్టే పోస్టులు లేదా చట్టవ్యవస్థకు భంగం కలిగించే సందేశాలు ప్రచారం చేసే వ్యక్తులను గుర్తించి, సైబర్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, ఎలాంటి సమాచారం అయినా ధృవీకరించకుండా ఇతరులకు పంపవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా అత్యవసర సేవల నంబర్ 112కు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ తనిఖీలో వనపర్తి డీఎస్పీ గిరిబాబు, వనపర్తి సీఐ సుగంధరత్నం, వనపర్తి పట్టణ ఎస్సై హరిప్రసాద్, పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల

# బంద్‌ను జయప్రదం చెయ్యండి

**ఏఐఎస్ఎఫ్**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు సూరారం కళ్యాణ్**

**ఏఐఎస్ఎఫ్ మండల కన్వీనర్ బాలగోని మత్స్యగిరి**




**వలిగొండ/అక్షిత న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా పక్ష విద్యార్థి సంఘాల బంధును జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ కార్యవర్గ సభ్యులు, మండల కన్వీనర్ లు వలిగొండ మండలం కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు సూరారం కళ్యాణ్ , మండల కన్వీనర్ బాలగోని మత్స్యగిరి సంయుక్తంగా మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్, వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 10న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బంద్ జయప్రదం చేయాలని ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యపాధ్యాయులు ప్రొఫెసర్స్ ప్రైవేట్- కార్పొరేట్ విద్య సంస్థల యాజమాన్యాలు సహకారించాలని అని అన్నారు.

**ఏఐఎస్ఎఫ్ డిమాండ్స్**

పెండింగ్ స్కాలర్ షిప్స్ ఫీజు రియాంబర్మెంట్ విడుదల చేయాలి

గురుకులాల్లకు సొంత భవనాలు నిర్మించాలి

ఎంఈవో, డీ ఈ ఓ రెగ్యులర్ పోస్టులను భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలల విద్యను కాపాడాలి

ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలి.

ప్రభుత్వ మరియు సాంఘిక మరియు సంక్షేమ హాస్టల్లో దుస్తుల పంపిణీ కాస్మోటిస్ అందించాలి

ప్రైవేట్ కార్పొరేట్ విద్య సంస్థల లో ఫీజుల నియంత్ర చట్టాన్ని అమలు చేయాలి.

పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయాలి

10న జరగబోయే వామపక్ష విద్యార్థి సంఘాల బందుకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సింగారపు సందీప్, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు నరసింహ చారి, కార్తిక్, తదితరులు పాల్గొన్నారు.

## ఇడుపులపాయలో వైయస్ఆర్ 77వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న చొక్కాల రాము ముదిరాజ్



**రాజన్న సిరిసిల్ల, అక్షిత:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలో పాల్గొన్న రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ ముదిరాజ్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము ముదిరాజ్ పాల్గొన్నారు.బుధవారం ఇడుపులపాయలో వైయస్ ఆర్ ఘాట్ ను సందర్శించి వైయస్ ఆర్ 77వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా వైయస్ఆర్ కుమార్తె ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో రాము తో పాటు బెజ్జంకి అనిల్ కుమార్ పిట్ట రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డును పూర్తిచేయాలని బైక్ ర్యాలీతో నిరసన తెలిపిన జేఏసీ



**నార్కట్ పల్లి, అక్షిత న్యూస్:** నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో గత 3 సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉన్న రోడ్డు వెడల్పు పనులను వెంటనే పూర్తి చేయాలని జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ రేపు జరగబోయే రిలే నిరహార దీక్ష కార్యక్రమాన్ని పట్టణం లో ఉన్నా వ్యాపారస్థులు ఆటో యూనియన్ల నాయకులు మరియు వివిధ సంఘాల నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు చిరుమర్తి యాదయ్య, చింతపల్లి భయాన్న, వడ్డేపల్లి నాగరాజు, చెరుకు పెద్దులు, లింగాల యాదయ్య, మరీదు శివ కృష్ణ, దుబ్బాక శ్రీధర్, కొప్పు శ్రావణ్, అల్లె పరమేష్ , దోసపాటి విష్ణుమూర్తి, బొబ్బలి దేవేందర్, బుర్రి ఎల్లేష్, దండు రవి, పసునూరి శ్రీనివాస్, పుల్లెంల వెంకట్, చెన్నారపు సత్తయ్య, మట్టిపల్లి రాజు, బొబ్బలి మధు, షేక్ జానీ, గోసుల హరీష్, వెంకన్న బొబ్బిలి మహేష్ ,మంద సుధాకర్, అశోక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్**



**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ అన్నారు. రైతు భరోసా నిధులు విడుదల సందర్భంగా సీఎం, మంత్రుల చిత్రపటానికి పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజు ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ వాన కాలం ఖరీఫ్ పంటకు రైతు భరోసా నిధులు మొదటి విడత విడుదల చేయడం జరిగిందన్నారు. రైతు సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. విడుదలవారీగా రైతు భరోసా నిధులను విడుదల చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్ష వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను ప్రజా ప్రభుత్వం నెరవేస్తుందని తెలిపారు. రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసిందని, వారి ఖాతాలో డబ్బులు ప్రభుత్వం జమ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, బాలరాజు, కిరణ్, బొప్ప దేవయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించాలి

### వరంగల్ సిపి




**వరంగల్, అక్షిత బ్యూరో:** పోలీస్ స్టేషన్ వచ్చే ప్రజలకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని భరోసాని కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత,ఐ.పి.ఎస్ పోలీస్ అధికారులు, సిబ్బందికి సూచించారు. బుధవారం వెస్ట్‌జోన్ పరిధిలోని స్టేషన్ ఘన్‌పూర్ పోలీస్ స్టేషన్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం సందర్శించారు.

బుదవారం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు వెస్ట్‌జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ పూల మొక్కను అంద జేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించడంతో పాటు, స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది నిర్వహిస్తున్న విధులను పరిశీలించడంత పాటు, స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించడంతో పాటు, స్టేషన్ పరిధిలో తరుచు అధిక సంఖ్యలో జరిగే నేరాలు, స్టేషన్ పరిధిలోని గ్రామాలు, ప్రస్తుత గ్రామాల్లో స్థితిగతులు, స్టేషన్ నిర్వహణ, పోలీస్ కమిషనర్ స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్ వేణు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా అధికారులు, సిబ్బంది ఉద్యేశిస్తూ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేస్తున్నామని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, స్వీకరించిన ప్రతి ఫిర్యాదుకు ఫిర్యాదుదారునికి రశీదు అందజేయాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులను పోలీస్ స్టేషన్ ఎక్కువ సేపు వేసి వుండే పరిస్థితి రాకుండా స్టేషన్ అధికారులు, సిబ్బంది చూడాలని. ముఖ్యంగా రాత్రి సమయాల్లో వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు.

పోలీస్ కమిషనర్ వెంట వెస్ట్‌జోన్ డిసిపి రాజ మహేంద్రనాయక్, ఏసిపి భీంశర్మ, ఇన్స్‌స్పెక్టర్ వేణు, ఎస్.ఐ మనిషా పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

### ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గొడం నగేష్



**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు గొడం నగేష్ అన్నారు. బుధవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణం కాపువాడలో 50 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని జిల్లా కలెక్టర్ కె.హరిత, సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, ఉమ్మడి ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు దండే విఠల్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కామ్డె అనిల్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ గ్రంథాలయాల ఏర్పాటు ద్వారా సమాజంలో మార్పు తీసుకురావచ్చని, విజ్ఞానాన్ని పొందవచ్చని తెలిపారు. ఉద్యోగాల కొరకు నిర్వహించే పోటీ పరీక్షలకు సన్నద్ధ మయ్యేందుకు గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. పఠనం ద్వారా జాతీయ, అంతర్జాతీయంగా జరిగే విషయాలను తెలుసుకోవచ్చని, ప్రాచీన భారతీయ చరిత్రతో కూడిన పుస్తకాలు గ్రంథాలయంలో లభిస్తాయని తెలిపారు. గ్రంథాలయాల అభివృద్ధికి మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కౌన్సిలర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# వైఎస్‌కు ఘన నివాళులు

### మాజీ సీఎం డాక్టర్ వైఎస్ఆర్ 77వ జయంతి

### నివాళులర్పించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** దివంగత మహానేత, మాజీ సిఎం స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా బుధవారం పలు చోట్ల చిత్రపటానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ వైఎస్ఆర్ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత అన్నారు. రైతులు, పేదలు, మహిళలు, విద్యార్థులు, వృద్ధులు సహా అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో చారిత్రాత్మక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల మనసుల్లో చిరస్థానం సంపాదించుకున్నారని



కొనియాడారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలిచి, సంక్షేమ పాలనకు కొత్త దిశానిర్దేశం చేసిన నాయకుడిగా వైఎస్ఆర్ సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశయాలు, ప్రజాసేవ స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శమన్నారు. ఆలగడపలో మొక్కలు నాటారు.

**ఆలగడపలో...**

మిర్యాలగూడ మండలం ఆలగడప, తుంగపహాడ్ గ్రామాల్లో మాజీ సిఎం డాక్టర్ వైఎస్.రాజశేఖర్ రెడ్డి 77వ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సర్పంచ్ బెద్దూరి వెంకటరెడ్డి, మిర్యాలగూడ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కంచుగంట్ల లింగయ్య యాదవ్, గోవిందు పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు పూర్తి స్థాయిలో చేరడం, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ప్రజలకు ఇచ్చారన్నారు. కార్యక్రమంలో డిసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలకృష్ణ, నాయకులు దేశిడి శేఖర్ రెడ్డి, గుడిపాటి నవీన్, సజ్జల గోపిరెడ్డి, ఎర్రబోలు శ్రీనివాసరెడ్డి మండల నాయకులు మచ్చ వెంకన్న,చెన్న రెడ్డి, రాంబాబు, ఆశీర్వాదం, జానారెడ్డి పాల్గొనారు

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డికి నివాళులు డీసీసీ సంజీవ్ ముదిరాజ్





**మహబూబ్ నగర్ ,అక్షిత న్యూస్:** దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయంలో డీసీసీ అధ్యక్షులు ఏ. సంజీవ్ ముదిరాజ్ అధ్యక్షతన, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు

ఈ సందర్భంగా డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి చిత్రపటానికి డీసీసీ అధ్యక్షులు ఏ. సంజీవ్ ముదిరాజ్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

అనంతరం సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ, డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, రైతులు, పేదలు, బలహీన వర్గాల సంక్షేమానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ఆయన పాలనకు నిదర్శనమని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనితా రెడ్డి,మీడియా సెల్ సీజే బెనార్.డీసీసీ ఉపాధ్యక్షులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, బెక్కరి మధుసూదన్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, డీసీసీ జనరల్ సెక్రటరీ రాములు యాదవ్, దోమ పరమేశ్, హన్వాడ మండల అధ్యక్షుడు మహేందర్, జిల్లా మత్స్య శాఖ సంఘం అధ్యక్షుడు గొనేల శ్రీనివాస్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పసుల రాజు, డీసీసీ కమిటీ సభ్యులు రమేష్ శెట్టి, పులిజాల రవికిరణ్, ఉషారాణి, సేవాదళ్ అబూకర్, వెంకట్ లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు మల్లేష్ యాదవ్, చందు యాదవ్,జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి హరీష్, అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం



**మందమర్రి, అక్షిత ప్రతినిధి:** తెలుగు సంస్కృతి సాహిత్య సేవా ట్రస్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ, తెలంగాణ సంస్కృతి సాహిత బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో కృషి చేస్తున్న వారిని జాతీయ పురస్కారాలతో సత్కరించడం జరుగుతుందని ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మాచవరం గౌరీశంకర్, బట్టు శ్రీనివాస్ రావు లు బుధవారం ప్రకటనలో తెలిపారు. సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో కృషిచేసిన వారికి జాతీయ నవ స్ఫూర్తి, నవ కీర్తి, మహానంది, స్వర్ణనంది, స్వర్ణ కంకణం, ఐరావతం, కామదేనువు, మయూరి, లైఫ్ టైం అచీవ్మెంట్, లెజెండరీ పురస్కా రాలతో సత్కరించి, వారి సేవలను అభినందిస్తూ, వారిని ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అర్చకులు, జర్నలిస్టులు సామాజిక సేవకులు, ఆధ్యాత్మికం, రంజువావిద్యం, సాహిత్యం, రచన, కవులు, కళాకారులు, సంగీతం, నృత్యం, భరతనాట్యం, కూచిపూడి, కోలాటం, చిత్రలేఖనం, శిల్పం, నాటకం, జానపదం, మిమిక్రీ, అవధానం, విద్య, వైద్యం, ఇంద్రజాలం, ముఖాభినయం, హరికథ, బుర్రకథ, ఒగ్గు కథ, రంగస్థల కళాకారులు, జ్యోతిష్యం, సైన్స్ అండ్ టెక్నాలజీ, వాస్తు, యోగ, డోలక్ హార్మోనియం, భజన కళా సామాజిక సేవ, క్రీడలు, షార్ట్ ఫిలిం, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణాభివృద్ధి, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలలో పనిచేస్తున్న వారు ఈ పురస్కారాలకు దరఖాస్తులు చేసుకోవచ్చునని తెలిపారు. అదేవిధంగా వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన ప్రముఖులకు గౌరవ డాక్టరేట్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆగస్టు 18, 2026 లోపు తమ దరఖాస్తులను అందజేయాలని సూచించారు. హైదరాబాద్ లోని నాంపల్లిలో గల ద సిటీ పార్క్ హోటల్లో ఆగస్టు 23, 2026న నిర్వహించు కార్యక్రమంలో వారిని జాతీయ పురస్కారాలతో సత్కరించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 9985275385, సెల్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.